అంతటా కోలాహలం..

నేడు దీపావళి
- నోములు, వ్రతాలకు సిద్ధం


విక్రయానికి సిద్ధంగా ఉంచిన బొమ్మలు


గుమ్మడికాయలు, మామిడి తోరణాల విక్రయాలు..

ఖమ్మంగాంధీచౌక్: దీపావళి పండుగ ప్రతీ ఇంటా సందడి చేస్తోంది. ఆదివారం నరక చతుర్ది నుంచే దీపావళి సంబురాలు ప్రారంభమయ్యాయి. సోమవారం దీపావళిని జరుపుకునేందుకు ప్రతీ ఇంటా ఏర్పాట్లు చేసుకున్నారు. నోములు, లక్ష్మీపూజ కోసం అంతా సిద్ధం చేసుకున్నారు. పండుగ సందర్భంగా వస్త్రాలు, వస్తువులు, వాహనాల కొనుగోళ్లు జోరుగా సాగుతున్నాయి. ఇక పండుగ ప్రత్యేకమైన ప్రమిదల విక్రయాలు అడుగడుగునా దర్శనమిస్తున్నాయి. మామిడి తోరణాలు, బంతి, ఇతర రకాల పూల విక్రయాలు మార్కెట్‌లో జరుగుతున్నాయి. ఇళ్ల అలంకరణలకు, పూలు, నరదిష్టి నుంచి రక్షించుకోవటం కోసం ఇళ్ల ముందు బూడిద గుమ్మడి కాయలు వేలాడదీసి, ఇళ్ల ముందు మంచి గుమ్మడి కాయలను పగులగొట్టడం ఆచారం కనుక గుమ్మడికాయల విక్రయాలు జోరందుకున్నాయి.

నోములు, వ్రతాలు..

దీపావళి పండుగ రోజున కొందరు ప్రత్యేకంగా నోములు నోచుకుంటారు. కొందరు వ్రతాలు చేస్తారు. మహాలక్ష్మీ దేవికి ప్రత్యేక పూజలు చేస్తారు. ఇందుకోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. ఇళ్లలో కొందరు బొమ్మల కొలువులు ఏర్పాటు చేసుకుంటారు.

టపాసుల మోత..

దీపావళి అంటే టపాసుల మోత. పిల్లలు మొదలు పెద్దల వరకు టపాసులను కాల్చేందుకు ఆసక్తి చూపుతారు. ఖమ్మం నగరంతో పాటు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దీపావళి బాణసంచా స్టాళ్లలో వివిధ రకాల టపాసులు విక్రయిస్తున్నారు. పర్యావరణ నిపుణులు, వైద్య నిపుణులు దీపావళి బాంబుల వినియోగంపై సూచనలు చేస్తున్నారు. దీపావళి బాంబులు వాతావరణాన్ని కాలుష్యం చేస్తాయని, సురక్షితమైన దీపావళి జరుపుకోవాలని కొందరు సూచనలు చేస్తున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసీ అందజేత

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేటకు చెందిన మేడికొండ బాలస్వామి కుమారుడు ఫ్రాన్సిస్ అత్యవసర వైద్య చికిత్సకోసం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి సిఫారసుతో మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ ఎల్వోసీని ఎంపీ రఘురాంరెడ్డి ఆదివారం అందజేశారు. దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధితో బాధపడుతూ ఇటీవల ఎంపీని కలిసి బాధిత కుటుంబ సభ్యులు విన్నవించగా ఆయన స్పందించి హైదరాబాద్‌లోని నిమ్స్ లో అత్యవసర వైద్య చికిత్స అందించేందుకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ.2.50 లక్షలు మంజూరు చేయించారు. బాధిత కుటుంబ సభ్యులకు హైదరాబాద్ లోని తన నివాసంలో చెక్ అందజేశారు.



రిజర్వేషన్లు సాధించే వరకూ ఉద్యమం


మాట్లాడుతున్న గుండాల కృష్ణ

ఖమ్మంమయూరిసెంటర్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు ఉద్యమం ఆగదని బీఆర్ఎస్, బీసీ సంఘం నాయకులు గుండాల కృష్ణ స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మంలో నిర్వహించిన బీసీ కులాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్ల అమలు కోసం 9వ షెడ్యూల్‌లో బిల్లు చేర్చడానికి కాంగ్రెస్ ఉద్యమించాలని, పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందేలా బీజేపీ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. బంద్ విజయవంతానికి కృషి చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. నాయకులు కురాకుల నాగభూషణం, బొమ్మా రాజేశ్వరరావు, కత్తి నెహ్రూ, సుగుణారావు, వెంకటరమణ పాల్గొన్నారు.

సన్మానం

ఖమ్మంఅర్బన్: గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎంబీబీఎస్ సీటు సాధించిన కాంపెల్లిలోని గ్రామీణ వైద్యుడు మేకల శంకర్ కుమార్తె లిఖితను నగరంలోని సంఘం జిల్లా కార్యాలయంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. జిల్లా ఉపాధ్యక్షుడు నారపోగు సుదర్శన్, వీరన్న, సురేందర్, యాకూబ్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మల్లేశ్, ప్రశాంతి, మధు ఉన్నారు.

స.హ. చట్టం పౌరుల చేతిలో ఆయుధం

ఖమ్మంమామిళ్లగూడెం: సమాచార హక్కు చట్టం పౌరుల చేతిలో వజ్రాయుధంలా నిలుస్తోందని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ పీ.వీ.శ్రీనివాసరావు తెలిపారు. ఖమ్మం జెడ్పీ సమావేశ మందిరంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన ఆదివారం ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అనంతరం చట్టం ద్వారా ఉన్న ఉపయోగాలను వివరించారు. తొలుత జెడ్పీసెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. బానోత్ భద్రూనాయక్, పెరుగు వెంకటరమణయాదవ్, పి.విజయ్‌కుమార్, దాసరి శ్రీనివాస్, లింగాల రవికుమార్, డేవిడ్‌రాజ్, బెల్లంకొండ శ్యామల ఉన్నారు.

అక్రమంగా పట్టా మంజూరుపై రైతు ఫిర్యాదు..

ఖమ్మంఅర్బన్: తమ భూమి అక్రమంగా ఇతరుల పేరుపై పట్టా మంజూరు చేశారని జెడ్పీ మీటింగ్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ఆర్‌టీఐ కమిషనర్ పీవీ. శ్రీనివాసరావుకు బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన రైతు వంగాల కొండల్ ఫిర్యాదు చేశాడు. రైతు తెలిపిన వివరాల ప్రకారం.. తనకు వారసత్వంగా 85 సెంట్ల వ్యవసాయ భూమి ఉందని, కొంతకాలం క్రితం కొంతమంది వ్యక్తులు అధికారులతో కుమ్మక్కై, తప్పుడు పత్రాలు సృష్టించి, నకిలీ సంతకాలతో తన భూమిని కాజేశారని ఆయన ఆరోపించారు. ఈ విషయంపై ఆగస్టు 21న సమాచారం హక్కు చట్టం ద్వారా వివరాలు కోరినా ఎలాంటి సమాధానం రాలేదని, కనీసం ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించాలని కోరారు.

సమస్యలపై పోరాటాలు

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలో ఎన్నికలతో సంబంధం లేకుండా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు నిర్వహించేది కేవలం సీపీఎం మాత్రమే అని పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం సరితా క్లీనిక్ సెంటర్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించిన సభలో నాయకుడు పి.సురేష్‌తో పాటు పలు కుటుంబాలు పార్టీలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీ డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనువాసురావు, బండారు రమేష్, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, కార్పొరేటర్లు ఎల్లంపల్లి వెంకట్రావు, గోపి, వన్‌టౌన్ కార్యదర్శి నాగుల్‌మీరా, హుస్సేన్, వీరబాబు, రవీంద్ర, చిరంజీవి, మల్లికార్జున్‌రెడ్డి, రాజ్‌కుమార్, రాజ్‌బీర్, విశాల్, సుమిత్, భిక్షం పాల్గొన్నారు.

నిత్యం ప్రజల పక్షం..

ఖమ్మంమామిళ్లగూడెం: నిత్యం ప్రజా సమస్యలపై సీపీఐ రాజీలేని పోరాటాలు చేస్తుందని నాయకుడు జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం అన్నారు. ఆదివారం గాంధీచౌక్‌లో భూక్యా రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, త్రీటౌన్ ఏరియా కార్యదర్శి నూనె శశిధర్, సహాయ కార్యదర్శి విజయ్ కుమార్, సత్యనారాయణ, కృష్ణ, శ్రీనివాసరావు ఉన్నారు.





ఉచిత వైద్యశిబిరం

కూసుమంచి: మండలంలోని ధర్మాతండాలో శ్రీచరిత హాస్పిటల్ ఆధ్వర్యాన ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్యశిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో వైద్యులు ఇందు భార్గవి, నవీన్‌కుమార్, రమేష్, హరీష్‌నాథ్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. యాజమాన్యం ఎస్‌కే.కాశీం, వైద్యులకు తండావాసులు కృతజ్ఞతలు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేయాలి

నేలకొండపల్లి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. మండలంలోని కొత్తకొత్తూరు లో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పైనంపల్లి గ్రామానికి చెందిన తంగెళ్ల సతీష్ ను మండల యువ మోర్చా అధ్యక్షుడిగా నియమించారు. మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, పురాణం దివాకర్, కొండా హర్షవర్ధన్, సయ్యద్ మోహినుద్దీన్, కల్యాణం నాగేశ్వరరావు, సూరిబాబు, కందరబోయిన గోపి, కృష్ణారావు, వేణుబాబు, రమేష్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కూసుమంచి: కూసుమంచిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి గురువులు రామానుజా చార్యులు, ఆశ, సత్తార్‌బేగం, సురేందర్‌రెడ్డి, నరసింహారావు తదితరులను ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థుల సంఘం బాధ్యులు కృష్ణ, రాజు, నరేష్, నాగేశ్వరరావు, వినయ్, సతీష్, స్వామి, స్వరూప, సునీత, రజని, రేణుక, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



నిరుద్యోగులకు మోడల్ టెస్ట్

ఖమ్మంఅర్బన్: నగరంలోని మామిళ్లగూడెంలో ఓల్డ్ గీతాంజలి కాలేజీలో ఆదివారం పోలీసు ఉద్యోగాలకు సిద్ధమవుతున్న నిరుద్యోగుల కోసం ఉచితంగా గ్రాండ్ మోడల్ టెస్ట్ నిర్వహించారు. జనసేన పార్టీ తరపున నిర్వహించిన ఈ పరీక్షలో శ్రేణుల వారీగా వందలాది మంది అభ్యర్థులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. పార్టీ రఘునాథపాలెం మండల అధ్యక్షులు సచ్చు స్రవంత్, ఖన్నా రామారావు, మురళీకృష్ణ పాల్గొన్నారు.

సీసీఐ కేంద్రాలు ప్రారంభించి రైతులను ఆదుకోవాలి

తిరుమలాయపాలెం: సీసీఐ ద్వారా పత్తి పంటను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బింగి రమేష్, తుల్లూరి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికే పత్తి పంట పూర్తిగా దెబ్బతిని ఎకరాకు రెండు, మూడు క్వింటాళ్లు కూడా దిగుబడి రాని పరిస్థితి ఉందని, మార్కెట్‌లో ప్రయివేటు వ్యాపారులు సరైన ధర పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆలయంలో నీటి పంపుల ఏర్పాటు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని శ్రీ గుంటుమల్లేశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం అర్చకులు దాములూరి కృష్ణశర్మ, శివాని దంపతులు అందజేసిన ఆర్థిక సాయంతో నీటి పంపులను ఏర్పాటు చేశారు. దాములూరి నాగభూషణం, అమీదిపురం వెంకటేశ్వర శర్మ జ్ఞాపకార్థం ఈ పంపులను ఏర్పాటు చేసి ఆదివారం పూజలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ చుండూరు రామకోటేశ్వరరావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

యాంత్రీకరణకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుమలాయపాలెం: వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద మండలానికి గాను మాన్యువల్ స్ప్రేయర్లు, పవర్‌స్ప్రేయర్లు, పవర్‌టిల్లర్, బ్రష్‌కట్టర్, పవర్ వీడర్ సబ్సిడీ మీద కేటాయించడం జరిగిందని ఏఓ నారెడ్డి సీతారాంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21 నుంచి 24 వరకు దరకాస్తులు ఏఓ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

పేదలకు ఇళ్లు ఇవ్వడమే లక్ష్యం

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 30, 34, 35 డివిజన్లలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మేయర్ పునుకొల్లు నీరజ ఆదివారం పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలనేది ప్రభుత్వ లక్ష్యమని, ఖమ్మంలో అర్హులైన వారికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో ఇల్ల పట్టాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు సకాలంలో ఇండ్లను నిర్మించుకోవాలని సూచించారు. నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, బాలగంగాధర్ తిలక్, బాణాల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

